# ప్రజాజ్యోతి

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం । 12 । జూన్ । 2025 పేజీలు 6


## రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ ఆకస్మిక తనిఖీలు

5





## ప్రతీ అంగన్వాడీలో న్యూట్రి, కిచెన్ గార్డెన్

5

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం

సత్ఫలితాలు ఇస్తున్న అవగాహన కార్యక్రమాలు
కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

6



## కాంగ్రెస్ బలోపేతానికి కృషి

6

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



## వివాహేతర సంబంధమే హత్యకు కారణం

6




మృతుడు కృష్ణ కేసులో
వీడిన మిస్టరీ
వివరాలు వెల్లడించిన
ఎస్పీ రాజేష్

# మహ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ కు సన్మానం

**నిజామాబాద్ స్పోర్ట్స్, ప్రజాజ్యోతి, జూన్ 11 :** రష్యాలో 2025 నిర్వహించిన ఇన్ మాస్కో ఉష్ స్పోర్ట్స్ చాంపియన్ లో నవీపేట మండల వాసి మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ బంగారు పథకాన్ని సాధించడం ఆనందదాయకమని నవీపేట్ మండల తహసిల్దార్ వెంకటరమణ అన్నారు. నవీపేట్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గోల్డెన్ తెలంగాణ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాహెర్ బిన్ జాఫర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉష్ పోటీలో బంగారు పతకం సాధించిన మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ కి మండల ఎమ్మార్వో వెంకటరమణ, మండలానికి చెందిన పలువురు పెద్దలు బుధవారం శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ నవీపేట మండలం ఫతేనగర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ రష్యాలో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ విభాగం కు చెందిన ఉష చాంపియన్షిప్ లో 17 దేశాలకు చెందిన 58 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనగా మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని సాధించడం దేశానికి గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా పర్వేజ్ అహ్మద్ ఎన్ఆర్ఐ సీనియర్ కాంగ్రెస్ లీడర్ మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామమైన ఫతేనగర్ నుండి అంతర్జాతీయ స్థాయికి వెళ్లి అక్కడ క్రీడల్లో గెలుపొందడం భారతదేశానికే గర్వకారణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు బంగారు పతకం సాధించిన ఇమ్రాన్ ఆలీ ఖాన్ కు సహాయ సహకారాలు అందించాలని కోరుతానన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఇమ్రాన్ అలీ ఖాన్ కు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు ప్రోత్సహించి మునుముందు మరెన్నో పథకాలు సాధించేందుకు సహకరించాలన్నారు. అనంతరం బంగారు పతకం గ్రహీత ఇమ్రాన్ అలీ ఖాన్ మాట్లాడుతూ నా విజయానికి కారణం తన తండ్రి సర్వర్ అలీ ఖాన్ అని ఆనందభాష్పాలతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన కోచ్ మొహమ్మద్ ఉమర్ బేసిక్ కోచ్ ను అందించగా అనంతరం పటియాలలో పూర్తి కోచింగ్ తీసుకున్నానని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తనకు ఏదైనా ఉద్యోగ భరోసాతో పాటు ప్లేయర్ గా ,కోచ్ గా అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ తెలంగాణ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాహెర్ బిన్ జాఫర్,ఎంఎ సుభాన్ , జన వికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి, టిఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ రఫీక్, ఫతేనగర్ గ్రామస్తులు స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## నమ్మించి మోసం చేశాడు

### ఆలయాల రోడ్డు, ఆప్తుల భూమి ఖాబ్జా

**బాల్కొండ ఆర్ సి జూన్ 11 ప్రజా జ్యోతి** నిజామాబాదు జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో నకాష్ గల్లీ లో నివసిస్తూన్న బి.రవి కిరణ్, వక్ర బుద్ధి తో శ్రీ నిమిషాంబ దేవి, కేదారేశ్వరి ఆలయాలకు చెందిన రోడ్డును తప్పుడు రిజిస్ట్రషన్ చేసుకొన్నారని ఆలయ సేవకులు బి.ఆర్ నర్సింగరావు ఆందోళసిన వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.భారత దేశంలోనే నాలుగో ఆలయముగా ప్రసిద్ధిగాంచిన నిమిషాంబ దేవి ఆలయఓ తో పాటు శ్రీ కేదా రేశ్వరి ఆలయం కూడా ఉంది.పై రెండు ఆలయాలు 523 సంవత్సరాల నుండి పూజలను అందుకుంటు న్నాయి.వీటిని బాల్కొండ లోని శ్రీ సోమక్షత్రియ నకాస్ సంఘం ద్వారా నిర్వహించ బడుతున్నాయి.2023 లో గ్రామ పంచాయతీ అనుమతితో రెండు ఆలయాలకు పడమటి భాగంలో 8 ఫీట్ల వెడల్పుతో రోడ్డు ఉంది.ఈ ఆలయాలకు 20 ఫీట్ల దూరంలో కీ,శే,బి విట్టల్ కుమారుడు బి.రవి కిరణ్ నివాస గృహన్ని అనుకొని బి.రవి కిరణ్ పెద్ద నాన్న నడిపి నాన్నాలైన కీ,శే,బి. లింబయ్య, బి.నర్సింలు కు చెందిన ఖాళీ స్థలం ఉంది ఈ స్థలం నుండి పాములు మొదలగు విషపు పురుగులు ఇంట్లోకి వస్తున్నా యని ఆలయ పెద్దలకు చెప్పి తాత్కాలికంగా రేకులను ఆలయాల గోడలకు ఆనుకొని వేసుకుంటానని నమ్మించి ఆలయం కమిటీకి తెలుపకుండా ఏకంగా రోడ్డును రిజిస్ట్రేషన్ చేశారనే సంఘటన వెలుగులోకి రావడంతో ఆలయ కమిటీ వారూ అచ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

నమ్మించి మోసం చేశాడు - బాధితులు

మా చిన్నాన్న కుమారుడు మాకు తెలుప కుండా మా భూమిని ఫేక్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని బి. నర్సింగ్ రావు, బి.ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు.వివరాలు ఇలా ఉన్నాయి బాల్కొండ మండల కేంద్రంలోని నకాష్ గల్లీ లో బి. రవి కిరణ్ అనే వ్యక్తి 1-31/1 ఇంటి నెంబర్ ను 2023 లొ తన భార్య పేరు మీద పూర్వపు గ్రామ పంచాయతీ అధికారికి "అమ్మమ్మయ్యా " ఇచ్చుకొని "ఓనర్ షిప్ సర్టిఫికెట్"సంపాదించి, ఆయన ఇల్లు తోపాటు ఇంటి ప్రక్కన ఉన్న పేద నాన్న, నడిపి నాన్న లకు చెందిన ఖాళీ స్థలాన్ని తన భార్య పేరు మీద గిఫ్ట్,డాక్యుమెంట్ నెం. 700/ 2023, రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఇదిలావుండగా కొన్ని ఎల్ల క్రితం బ్రతుకు తెరువుకు కోసం బి.రవి కిరణ్ పెద్ద నాన్న నడిపి నాన్నాలైన కీ,శే,బి. లింబయ్య, బి.నర్సింలు కుమారుడు నర్సింగ్ రావు, తమ వారసుల నుండీ వచ్చిన భూమిని చదును చేస్తూ ఉండగా బి.రవి కిరణ్ ఈ భూమి మాదని పక్క రిజిస్ట్రేషన్ ఉందని భూమిని చదును చేయకుండా అడ్డు తగిలి పైగా అతి తెలివి తో పోలీస్ స్టేషన్ లో తప్పుడు ఆరోపణలు చేయడంతో భూ హక్కు దారులు అవాకై మే నెల 26 న ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్ కు నర్సింగ్ రావు దరఖాస్తు చేసుకున్నాడు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం (జూన్ 10) డి.ఎల్పి.ఓ శివకృష్ణ ఖాబ్జాకు గురైన రోడ్డుతో పాటు పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి,బి. రవికిరణ్ వద్ద ఉన్న రిజిస్ట్రేషనన్ పరిశీలించిన డాక్యూమెంట్స్ లో సాక్షులుగా ఆర్మూర్ కు చెందిన వారితో పెట్టుకొని "ఫేక్" రిజిస్ట్రేషన్ చేసుకొన్నారు.పై డాక్యూమెంట్స్ లో బాల్కొండ లో కులం వారికి లేదా పక్కింటి వారికి లేదా బి.రవి కిరణ్ పెద్ద నాన్న నడిపి నాన్నాలైన కీ,శే,బి. లింబయ్య, బి.నర్సింలు కుమారులకు కూడా తెలుకుండా రిజిస్ట్రేషన్ ఎలా చేశారని డి.ఎల్పి.ఓ శివకృష్ణ బి. రవికిరణ్ మందలించి తొందర్లో రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసుకోకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సంఘటన స్థలంలో బి. సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## పాఠశాలలకు పలకలు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ల వితరణ

**ప్రజాజ్యోతి ప్రత్యేకం, జూన్ 11** ఈ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముప్కాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైవ శ్రీనివాస్ ముప్కాల్ మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు సుమారు రూ.15 వేల రూపాయల విలువైన పలుకలు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జక్కుల రవికుమార్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గంగారం, పిఆర్టియు టిఎస్ ముప్కాల్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్తపల్లి శ్రీనివాస్, కొంద్రు నవీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తాడూరి లక్ష్మణ్, ఎస్ జి శ్రీనివాస్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయానంద్, సుధాకర్, రఘు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు..




## అంగన్వాడీల్లో అమ్మ మాట - అంగన్వాడీ బాట

ఏర్గట్ల: జూన్ :11 :(ప్రజాజ్యోతి) మండలంలోని తొర్తి అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సరస్వతి సమక్షంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్బంగా 3 సంవత్సరాల చిన్నారులను కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కలిసి కేంద్రాల ద్వారా అందజేసే సరుకులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ప్రేమలత, లక్ష్మి, శైలజ, ఆయా సంజన, చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సంఖ్య పెంచాలి

### మండల విద్యాశాఖ అధికారి కట్టా ఆంజనేయులు.

**రెంజల్, జూన్ 11(ప్రజాజ్యోతి ):** 2025-26 నూతన విద్యా సంవత్సరంకు గాను ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయడానికి బుధవారం రోజున రెంజల్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రెంజల్ మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యాశాఖ ఆధికారి కట్ట ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీలా హెడ్మాస్టర్ శంకర్, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, కార్యదర్శి కిషోర్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి,అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## భూముల ప్రయోజనం కోసమే భూభారతి

**ఆర్మూర్ జూన్ 11 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా రైతుల భూముల ప్రయోజనం కోసంభూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం రెవెన్యూ సదస్సును అధికారులు నిర్వహించారు. గతంలో భూములు ఉండి పాస్ పుస్తకంలో నమోదు కానివి అలాగే ప్రభుత్వ భూములు కొనుగోలు చేసిన పాసుబుక్కులో ఎక్కించుకోలేని వారికి సాదా బైనామాలతో కొన్నవారికి రైతులు భూముల విషయాలలో ఇబ్బంది పడకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టమే ఈ భూభారతి ప్రతి ఒక రైతు మీ సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుని మీ సమస్యను పరిష్కరించుకోవాలని రెవెన్యూ డిప్యూటీ ఎమ్మార్వో మల్లెల సుజాత, రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆమె అన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో గ్రామానికి చెందిన పిఎసిఎస్ చైర్మన్ బంటు మహిపాల్, పంచాయతీ కార్యదర్శి సుకన్య, మాజీ సర్పంచులు బండమీది గంగాధర్, మూగ ప్రభాకర్, మాజీ ఎంపిటిసి రాజ్ కుమార్, రెవెన్యూ అధికారులు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.





## బీజేపీ రెంజల్ మండల కార్యవర్గ సభ్యుల ఎన్నిక

**రెంజల్, జూన్ 11(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుల ఎన్నిక బిజెపి రెంజల్ మండల అధ్యక్షులు క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో దూపల్లి గ్రామంలో మండల ఇంచార్జి రచ్చ సుదర్శన్ నిర్వహించి అనంతరం మండల కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా దుంపల సంయుక్త, దేవోళ్ల యోగేష్, చుంచుల ప్రసాద్, లోలపు ఒడ్డెన్న, జనరల్ సెక్రెటరీగా ఈర్ల రాజు, గాండ్ల ప్రసాద్ సెక్రెటరీలుగా జెల్ల రుక్మిణి, పార్ధ రమేష్, రఘుపతి లక్ష్మయ్య, మమ్మయి శివ కోశాధికారిగా బండారి రవి బీజేవైఎం మండల అధ్యక్షులుగాఅజయ్, మహిళ మోర్చా అధ్యక్షురాలిగా మాజీ జెడ్పిటిసి మేక విజయ ను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్, మాజీ మండల అధ్యక్షులు గోపికృష్ణ, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చా ల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## బీజేపీ మండల ఉపాధ్యక్షుడిగా గద్దె రవీందర్



**నందిపేట్ (జూన్ 11):** నందిపేట్ మండల బీజేపీ మండల ఉపాధ్యక్షుడిగా గద్దె రవీందర్ నియమితులయ్యారు. ఆయన నియామక పత్రాన్ని మంగళవారం రోజున మండల ఇంచార్జ్ నూతల శ్రీనివాస్ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా నందిపేట మండల బీజేపీ దళిత మోర్చా ప్రధాన కార్యదర్శిగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేశానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన బీజేపీ నాయకత్వానికి రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ పటేల్, మండల ఇంచార్జ్ నూతల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పటేల్ రాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నాగ సురేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గంపకు ఎమ్మెల్యే పరామర్శ



**బాల్కొండ, ప్రజాజ్యోతి, జూన్ 11 :** అస్వస్థకు గురై యశోదా ఆసుపత్రి లో లో చికిత్స పొందుతున్న మాజీ ప్రభుత్వ విప్ కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ను బుధవారం మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా యోగ క్షేమలతో పాటు రాజకీయ అంశాలపై చర్చించారు.

# నిజామాబాద్‌లో హత్య కలకలం

### రిటైర్డ్ ఎస్ఐ కొడుకు నిందితుడు



**నిజామాబాద్ (జూన్ 11)** నిజామాబాద్ నగర శివారులోని పాంగ్రా వాగు వద్ద సోమవారం రాత్రి చోటుచేసుకున్న హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రిటైర్డ్ ఎస్ఐ కుమారుడే ఈ హత్యకు పాల్పడినట్టు పోలీసుల విచారణలో తేలింది. ఈ హత్యా ను సవాల్‌గా తీసుకున్న పోలీసులు కేవలం కొన్ని గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేసి తమ మార్క్ చూయించారు. మృతుడు ఆర్యనగర్‌కు చెందిన వసంతరావుగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వసంతరావు రాత్రి పాంగ్రా శివారులోని కల్లు బట్టిలో మద్యం సేవించడానికి వచ్చాడు. అదే సమయంలో రిటైర్డ్ ఎస్ఐ కొడుకు కూడా అక్కడే మద్యం సేవిస్తున్నాడు. ఇద్దరి మధ్య చిన్నపాటి వాగ్వాదం ఘర్షణగా మారింది. మద్యం మత్తులో అదుపు తప్పిన నిందితుడు వసంతరావుపై దాడికి పాల్పడ్డాడు. వసంతరావు తనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాడనే అనుమానంతో నిందితుడు అతన్ని వెంబడించి, పక్కనే ఉన్న బండరాయితో వసంతరావు తలపై, ముఖంపై దాడి చేసి అక్కడినుండి పారిపోయాడు. తీవ్రంగా గాయపడిన వసంతరావు ఘటన స్థలంలోనే మరణించాడు. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతానికి నిందితుడిని విచారిస్తున్నామని, పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో పాంగ్రా పరిసర ప్రాంతాల్లో తీవ్ర కలకలం రేగింది. హత్యకు సంబంధించిన పలు కోణాల్లో దర్యాప్తు కొనసాగుతున్నది.

## అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా



**రెంజల్, జూన్ 11(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలో బుధవారం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ధర్నా చేపట్టి వినతి పత్రం అందజేశారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పార్వతి రాజేశ్వర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు. నిరుపేద కుటుంబాలు ఉపాధి హామీ పనులు చేసి జీవనం సాగించే కూలీలకు గత సంవత్సరం చేసిన కూలి డబ్బులు నేటి వరకు అందని పరిస్థితులతో ఇబ్బంది పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకులు దృష్టిలో పెట్టుకొని ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు రోజుకు 500 రూపాయలు చెల్లించాలని, ఉపాధి హామీ పనులు చేసే అర్హులైన నిరుపేద కుటుంబాల కూలీలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకా న్ని ఉపాధి హామీ పనులలో 20 రోజులు కూలి పని చేసిన కూలీలకు నెలకు ?2000 చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులు ఇప్పించాలని కోరారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం తెలియజేసిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ నసీర్, జిల్లా నాయకులు పుట్టి నాగన్న, మండల నాయకులు మిద్దె పెద్దులు, పసుల గోపాల్, ఎల్ గంగాధర్, సిద్ధపోశెట్టి , చాకలి సాయిలు, మన్నె పోశెట్టి,తరుణ్, బండారి సాయిలు, మైసయ్య, పశువుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ కౌన్సిలర్

**- కళ్ళు లేని అభాగ్యుడుకి గూడు కల్పించి ఆదుకున్న మాజీ కౌన్సిలర్..**

**ఎల్లారెడ్డి జూన్- 11 (ప్రజా జ్యోతి)** ఆవ్యక్తికి కళ్ళు లేవు... కుటుంబ సభ్యులు ఎవరు లేరు... పైగా ఉన్న ఇల్లు ఇటీవల కురిసిన వర్షానికి కూలిపోయింది.. దిక్కుతోచని స్థితిలో ఉన్న అభాగ్యుడికి... నేనున్నానంటూ ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన.. 9వ వార్డు మాజీ కౌన్సిలర్ గాదె విజయలక్ష్మి తిరుపతి ఆదుకున్నాడు. ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన గోపని రాములు అనే 80 ఏళ్లవృద్ధుడు తొమ్మిదవ వార్డు పరిధిలో తన నివాసంలో నివసిస్తున్నాడు. ఈయనకు వారి కుటుంబ సభ్యులు ఎవరూ లేరు. పైగా గత పదేళ్లుగా అతడికి రెండు కళ్ళు కనిపించవు.. ఇలాంటి పరిస్థితుల్లో కాలం వెళ్ళదిస్తున్న ఆయనకు.. ఇటీవల కురిసిన వర్షానికి ఉన్న ఇల్లు కాస్త కొద్ది కొద్దిగా పూర్తిగా కూలిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న ఆయన్ను... ఆ వార్డు మాజీ కౌన్సిలర్ గాదే విజయలక్ష్మి తిరుపతి... ఆ వృద్ధుడు ని శిథిలావస్థలో ఉన్న ఇంటి నుంచి కిరాయి ఇంట్లోకి తరలించి ఇకపై ప్రతీ నెల కిరాయి సైతం బరిస్తానని చెప్పారు. అలాగే మున్సిపల్ అధికారుల సహాయంతో వృద్ధుడి బాధను చూసి చలించిపోయి కిరాయి ఇంట్లోకి తరలించినట్లు మాజీ కౌన్సిలర్ గాదె విజయలక్ష్మి తిరుపతి తెలిపారు. అనంతరం వృద్ధుడికి దుప్పట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.





## ఐదు సంవత్సరాలలోపు శిశువులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 11.**కామారెడ్డి మున్సిపాలిటీ పరిధి లోని లింగాపూర్ లోని 9 ,11 వ వార్డ్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం లో బుధవారం నాడు 0 టు 5 సంత్సరాల లోపుపిల్లల ను అంగన్వాడీలో చేర్పించాలని, పూర్వప్రథమిక విద్యను ఇంగ్లీష్ లో కూడా బోధించడం జరుగుతుందనీ అంగన్వాడి టీచర్ ఉమారాణి తెలిపారు. శిశువుల పూర్తి సంరక్షణ తో పాటు పోషక ఆహారం కూడా అంది స్తాంఅనిఅంగన్వా డీ టీచర్ వైద్య.ఉమారాణి పేర్కొ న్నా రు. ప్రత్యేకంగా కేంద్రాన్ని అలం కరించి సరస్వతిపూజనుకూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులు కొత్తగా ప్రవేశం పొందిన చిన్నారులు ఉన్నారు. ఆయా లక్షిమి, తల్లులు పాల్గొని పాట రూపం లో విస్తృత ప్రచారం నిర్వహించారు.

# ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 11.** ప్రపంచ రక్తదాతల దినోత్సవం జూన్ 14 ను పురస్కరించుకుని శనివారం రోజున ప్రభుత్వ వైద్యశాలలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలోని పేషంట్ల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ లు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 304.7 మిలియన్ యూనిట్ల రక్తం అవసరం ఉండగా 272.3 మిలియన్ యూనిట్ల రక్తం మాత్రమే అందుబాటులో ఉందని దీని వలన సకాలంలో రక్తం దొరకక చాలా మంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుంది అని అన్నారు.2025 ప్రపంచ రక్తదాతల దినోత్సవం నినాదంగా రక్తదానం చేద్దాం ఆశను పంచుకుందాం, కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు సాగాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలు చేసింది అని అన్నారు. ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు శిబిరం ప్రభుత్వ వైద్యశాల కామారెడ్డిలో కొనసాగుతుంది అని అన్నారు.రక్తదానం చేసిన ప్రతి రక్త దాతకు ప్రశంస పత్రాలను,కీ చైన్ ను అందజేస్తామని తెలియజేశారు.రక్తదానం చేయాలనుకున్న రక్తదాతలు ఈ నెంబర్లను 9492874006,8897349872 సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్షక్ బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ కె రషీద్,కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ పాల్గొనడం జరిగింది.



## పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి

ఎంఈఓ రాజులు

**ఎల్లారెడ్డి జూన్- 11(ప్రజా జ్యోతి)** పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంఈఓ రాజులు అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ఉపాధ్యాయులు, పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉపా ధ్యాయులకు సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదులు, టాయి లెట్లు, ఆటస్థలాలు, అసెంబ్లీ ప్రాంతాలు, సిబ్బంది గదులు, నీటి ట్యాంకులు ఎలా శుభ్రపరుచుకోవాలనే అంశంపై పారిశుధ్య కార్మికులకు వివరించారు.పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత చేతులు కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించామని ఆయన సూచించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 11:** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ , పెన్సిల్వార్ శ్రీకాంత్ , బొడ్ల రాజు పిట్లం ఇటీవలే అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొంది కోలుకొని విశ్రాంతి తీసుకుంటున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఈరోజు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే ఆరోగ్యం, క్షేమ, సమాచారాలు అడిగి తెలుసుకున్నారు.. త్వరగా కోలుకోవాలని అన్నారు.



## ఇంద్రకరణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 11.** కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలంలోని రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన బద్దం ఇంద్రకరణ్ రెడ్డి టిపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమకమైనందున మర్యాదపూర్వకంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ తో డిసిసి నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చంద్రా గౌడ్ లు కలిసి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు అయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి పదవి రావడానికి కృషి చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి,బాపూరెడ్డి,మాజీ సర్పంచ్ నర్సింలు, సాజిద్, ఆంజనేయులు,బాబు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆలయ సందర్శన

**రామారెడ్డి జూన్ 11(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం ఇసనపల్లి,రామారెడ్డి, మండలంలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయాన్ని ఇంజనీర్ ఇన్ పంచాయతీ రాజ్ మరియు దేవదాయ శాఖ అధికారి శ్రీ కాలభైరవ స్వామి ప్రత్యేకంగా దర్శించుకున్నారు.ఆలయ సిబ్బంది. స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు.తదుపరి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వామి వారిని దర్శించుకుని దేవాలయ అభివృద్ధి పై ఎంతో సంతృప్తి చెంది తన వంతు ఏదైనా అభివృద్ధి కార్యక్రమంలో తొందరగా సహకరిస్తానని చెప్పడం జరిగిందని, దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ సిబ్బంది తెలిపారు.



## ఘనంగా అంగన్వాడీ మై ఫస్ట్ డే

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 11:** కామారెడ్డి 38 వార్డులో రుక్మిణికుంటలో అంగన్వాడి మై ఫస్ట్ డే కార్యక్రమాన్ని ముఖ్యఅతిథి మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్ గోనె శ్రీనివాస్ నిర్వహించారు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సాధికార పిడిఆర్ కిరణ్ బట్టు శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు



## అన్నదానం

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 11:** కామారెడ్డి అయ్యప్ప దేవాలయంలో బీదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి అన్నదాత ముత్యపు యశ్న ముత్యపు సిద్దయ్య మనమరాలు ఆయాచీతం శివప్రసాద శర్మ శ్రీలత వారు వారికి వారి కుటుంబానికి స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నం రమేష్ పబ్బ వేణు నక్క శ్రీనివాస్ ప్రేమ్ కిరణ్ భక్తులు పాల్గొన్నారు



## ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఎల్లారెడ్డి జూన్- 11(ప్రజా జ్యోతి) మండలంలో ఉన్నటువంటి ప్రవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీతో పాటు పుస్తకాలు,యూనిఫార్మ్,షూస్,టై,బెల్టూ అంటూ విచ్చలవిడిగా అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నాయి. విద్యాహక్కు చట్టం ప్రకారం నిబంధనలకు అనుగుణంగా తక్కువ ధరలకు అమ్మాల్సిన పుస్తకాలని,ధనార్జనే ధ్యేయంగా అధిక ధరలకు విక్రయిస్తూ బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయి. అనుమతులు లేని పాఠశాలలు సైతం కొత్త అడ్మిషన్లు తీసుకుంటూ పుస్తకాలు విక్రయిస్తున్నా పాఠశాలల యాజమాన్యాలు బయట షాపుల్లో మాట్లాడుకొని వారి చేత విక్రయిస్తు,విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి అక్కడికే పంపిస్తున్నారు. ఈవిషయం అమ్ముతున్నారని,విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి మాకు కంప్లైంట్ ఇవ్వడంతో ప్రైవేట్ పాఠశాలలో ఎన్నిసార్లు చెప్పినా నిర్లక్ష్యపు సమాధానం చెపుతున్నారు. నిబంధనలు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై,విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పుస్తకాలు,యూనిఫార్మ్ అధిక ధరలకు విక్రయిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సభావత్ వినోద్ నాయక్, ప్రధానకార్యదర్శి ఎస్ సంతోష్ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## జుక్కల్ ఎమ్మెల్యేకు పరామర్శ

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 11** హైదరాబాద్ లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావును బుధవారం పెద్ద కొడపగల్ మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ... డిసీసీ అధ్యక్షులు శ్రీనివాస్, జుక్కల్ నియోజికవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు బోడ్ల రాజు వేర్వేరుగా పరామర్శించారు. ఎమ్మెల్యే జుక్కల్ నియోజికవర్గ ప్రజల యోగ క్షేమల గురించి అడిగి తెలుసుకున్నారు. కొద్ది రోజులలోనే నియోజికకర్గనికి వస్తానని తెలిపారు.





## ఘనంగా ఏరువాక పౌర్ణమి

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 11** పెద్ద కొడపగల్ మండలంలోని కాటేపల్లిలో బుధవారం ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని లక్ష్మీ మాత ఆలయం వద్ద వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ మహంతేశ్వర మఠం కౌలాస్ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 108 ష.బ్ర మల్లిఖార్జున శివాచార్యులు సత్యనారాయణ వ్రతం గావించారు. ఇతర గ్రామాల నుంచి విచ్చేసిన, గ్రామ భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. గత 70 సం.లుగా పూజలు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## అమ్మ మాట అంగన్వాడీ బాట

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 11.** పిట్లం మండలములోని చిన్న కొడపగల్ సెక్టర్ల్ బుర్నపూర్ అంగన్వాడి కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని సూపర్వైజర్ పద్మావతి తెలిపారు. నూతనంగా నమోదైన పిల్లలను కేంద్రమునకు ఆహ్వానించడం సెల్ఫ్ విత్ అంగన్వాడి సెంటర్ పేరుతో సెల్ఫీ కార్నర్ పెట్టడం జరిగింది ప్రీస్కూల్ పిల్లలకు గర్భిణీ , బాలింతల కు ఎగ్ బిర్యానీ పెట్టడం మొదటి రోజు అందించారు.ప్రైవేటు స్కూల్ కు ధీటుగా అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించం జరుగుతుందని,పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేయాలని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది.అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ఆట సామాగ్రిని బోధన పరికరాలను ప్రీస్కూల్ కిట్ ను పంపిణీ చేయడం జరిగింది ప్రతి అంగన్వాడి కేంద్రాలలో బడి గంట బెల్ పెట్టడం జరుగుతుంది తెలిపారు.అనంతరం అంగన్వాడి టీచర్ జగదీశ్వరి మాట్లాడుతూ...3 సంవత్సరాల పిల్లలను ఇంటికి వెళ్ళి వారి పేర్లు అంగన్వాడీ సెంటర్లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.అడుకోవడిని పిల్లలకు ఆట వస్తువులు ఉన్నాయి అన్నారు. సూపర్వైజర్ పద్మావతి,అంగన్వాడి టీచర్ జగదేశ్వరి, అయా విట్టవ్వ,, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గోన్నారు.



# ప్రతి అంగన్వాడీలో న్యూట్రి, కిచెన్ గార్డెన్‌లు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 11** మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లాలో దోమకొండ ప్రాజెక్ట్ మాచరెడ్డి మండలం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకి ఎగ్ బిర్యానీ వండి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. కిచెన్ గార్డెనింగ్ లో భాగంగా బీర సొర కాకర వంటి తీగజాతి మొక్కలను జిల్లా కలెక్టర్ నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ సెంటర్లో న్యూట్రి గార్డెన్ మరియు కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని, పిల్లల పౌష్టికాహారం ఉద్దేశించి పోషణ అభియాన్ లో సరైన డేటా ఇవ్వాలని బాలింతలు, గర్భవతులు పౌష్టికాహారాన్ని విధిగా స్వీకరించాలని దీనికి తగిన ఏర్పాట్లు అంగన్వాడి అధికారులు టీచర్లు సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి అంగన్వాడీ సెంటర్లో ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ మరియు టాయిలెట్ ఫెసిలిటీ ఉండాలని ఇందుకుగాను సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రీ స్కూల్ పిల్లలు 100% అటెండ్ అయ్యేలాచుడాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిల్లలతొ ఏబీసీడీ చెప్పించారు. పిల్లలతో సెల్ఫి విత్ అంగన్వాడీ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎంపీడీవో, ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ ఆకస్మిక తనిఖీలు

**రామారెడ్డి జూన్ 11 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ ఉన్నతాధికారులు,డైరెక్టర్ ఐపిఎం డాక్టర్ సి. శివలీల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పి .రోహిత్ రెడ్డి ,ఎస్. శ్రీషిక ,పి.స్వాతి, ఎన్. జగన్నాథ్, లతో కూడిన బృందం రామారెడ్డి మండలంలోని పోసానిపేట గ్రామంలో గల వైష్ణవి (శనగపిండి) ఫ్లోర్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో శనగ పిండిని, రాగి మరియు జొన్నపిండి ప్రాసెస్ చేయడం, కిటికీలకు మెష్ లేకపోవడం తయారు చేసినటువంటి పిండి బస్తాల పై ఈగలు ఉండటం,గోడలు మరియు పై కప్పు పై బూజుతో కూడిన దుమ్ము ధూళీలు ఉండడం, సేఫ్టీ కంట్రోల్ పాటించకపోవడం, తగిన రికార్డ్స్ మెయింటెనెన్స్ చేయకపోవడంతో నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే సుమారు 28 లక్షల ఐదువేల రూపాయల విలువ కలిగిన 42,500 కిలోల లేబుల్ మరియు ఇతర ప్యాకింగ్ వివరాలు లేకుండా అనుమానాస్పదంగా ఉన్న శనగపప్పును సీజ్ చేయడం జరిగింది. మరియు అనుమానిత శాంపిల్స్ సేకరించి పరీక్ష నిమిత్తం హైదరాబాద్ లోని ఫుడ్ సేఫ్టీ ల్యాబ్ కి పంపడం జరిగింది. ఎఫ్ ఎస్,ఏ. చట్టం 2006 ఉల్లంఘించినందుకు గాను వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం నోటీసులు జారీ చేయడం జరిగింది.అదేవిధంగా కామారెడ్డి మండలంలో గల ఎన్ హెచ్ 44 మరియు ఎన్ హెచ్ 7 రోడ్డుపై గల పర్ణిక ప్యాలెస్ మరియు వైష్ణవి ఇంటర్నేషనల్ హోటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా వెజ్ అండ్ నాన్ వెజ్, ఉడికినవి మరియు పచ్చివి అన్నీ ఒకే రిఫ్రిజిరేటర్లలో కలిపి ఉంచడం,అపరిశుభ్రంగా ఉన్నటువంటి రిఫ్రిజిరేటర్లలో నిలువ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించడం, అలాగే,ఎగ్జాస్టర్ ఫాన్స్ పై నూనెతో కూడినటువంటి నూనె మరియు దుమ్ము ధూళితో పేరుకుపోవడం, ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్ మరియు హ్యాండ్ గ్లోవ్స్ ధరించకపోవడమ్,అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన దుమ్ము ధూళి ఈగలతో కూడిన వండిన ఆహార పదార్థాలను మరియు అధికంగా పలుమార్లు వేడి చేసిన వంట నూనెను ఆహార పదార్థాలలో వాడుతుండడం గుర్తించడం జరిగింది. పర్ణిక ప్యాలెస్ హోటల్ లో గల స్టోర్ రూమ్ నందు సుమారు 45 వేల రూపాయల నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన ముడి సరుకులు, కాలం చెల్లిన తేనె, ఫ్రూట్ పుల్ప్ మరియు పురుగులతో కూడినటువంటి బియ్యం,మిల్ మేకర్, ధనియాల పొడి, ఇతర పదార్థాలను ప్రజల ఆరోగ్య నిమిత్తం హోటల్ యాజమాన్యాన్ని ఫుడ్ సేఫ్టీ టాస్ఫోర్స్ హెడ్ వి.జ్యోతిర్మయి హెచ్చరించి అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ఉల్లంఘించినందుకుగాను వారికి నోటీసులు జారీ చేశారు.



అదేవిధంగా, నేషనల్ హైవే ఎన్ హెచ్ 7 రోడ్ లో గల వైష్ణవి ఇంటర్నేషనల్ బార్ అండ్ రెస్టారెంట్ హోటల్లో సుమారు 17వేల రూపాయల విలువగల 40 కిలోల నిల్వ ఉంచిన దుర్వాసనతో కూడినటువంటి మాంసము, 10 కిలోల గోధుమపిండి మరియు పది కిలోల ప్రాన్స్ ను, ప్రజల ఆరోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. మరియు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులు వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది.నిబంధనలు పాటించని, ప్రభుత్వ అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే సీజ్ చేస్తామని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తెలిపారు. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించడం జరిగింది. అలాగే ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## హుండీ లెక్కింపు

**మాచారెడ్డి ప్రజాజ్యోతి జూన్ 11.** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చుక్కాపూర్ నందు పరిశీలకులు కమల నిజామాబాద్ వారి పర్యవేక్షణలో ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు మూడు నెలలకు గాను హుండీలు విప్పగా మొత్తం రూపాయలు,634805/-( ఆరు లక్షల 34 వేల ఎనిమిది వందల ఐదు రూపాయలు) వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీధర్ రావు తెలిపారు. ఇందులో నోట్లు రూపాయలు 558010/- మరియు నాణెములు 76795/- వచ్చినవి ఇట్టి కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్లు లక్ష్మీరాజం రాజారెడ్డి ఆంజనేయులు ఆలయ అర్చకులు సిబ్బంది మహిళా సేవా సమితి సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

**ఎల్లారెడ్డి జూన్- 11(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలం గండిమాసానిపేట్ గ్రామానికి చెందిన తీర్చి బాలయ్యకు భార్య, సంతానం లేకపోవడంతో గత కొన్ని సంవత్సరాల నుండి తన అన్న కొడుకులైనా తీర్చి సాయిలు, తీర్చి శేఖర్ ఇంటి వద్ద ఉంటున్నాడు. గత కొన్ని రోజుల నుండి బాలయ్యకు ఆరోగ్యం బాగాలేక ఇంటి ముందే మలమూత్ర విసర్జనలు చేస్తున్నాడు. ఈ విధంగానే ఈ నెల తేదీ 9వ తారీఖు నాడు కూడా సాయిలు ఇంటిముందు బాలయ్య మలమూత్ర విసర్జన చేయగా ఇట్టి విషయంలో సాయిలు మందలించినాడు ఇట్టి విషయం మనసులో పెట్టుకొని బాలయ్య మనస్తాపం చెంది క్షణిక ఆవేశంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా గ్రామంలోని జడ్పీహెచ్ ఎస్ స్కూల్ నందు కొత్తగా నిర్మిస్తున్న భవనం పిల్లర్ కు తాడుతో ఉరి వేసుకొని చనిపోయినాడు అని మృతుని అన్న కొడుకైన శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

## పట్టుబడిన వాహనాల వేలం 17న



**ఎల్లారెడ్డి జూన్- 11(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిలోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు వాగానర్ కార్, గ్లామర్ బైక్ ఈనెల 17న వేలం వేయడం జరుగుతుందని, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ షాకీర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో డిప్యూటీ కమిషనర్ నిజామాబాద్, జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కామారెడ్డి ఆధ్వర్యంలో ఈ వేలం పాటను నిర్వహించబడుతుందని ధరావత్తు సొమ్మును చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం

## సత్ఫలితాలు ఇస్తున్న అవగాహన కార్యక్రమాలు
## కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 11. ఈ దిశగా ఇప్పటికే తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో నిజామాబాద్ జోన్ పరిధిలో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను అందిస్తున్నాయని అన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు వీలుగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ బుధవారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. వివిధ శాఖల సహకారంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, నిర్వహించిన దాడులు, స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల గురించి ఆ విభాగం నిజామాబాద్ ఆంటీ నార్కోటిక్ విభాగం ఇంచార్జ్ సోమనాథం కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇటీవలి కాలంలోనే సుమారు రూ. 42.98 కోట్ల విలువ చేసే ఆల్ప్రాజోలం నిల్వలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అల్ప్రాజోలం విక్రేతలను పట్టుకుని పకడ్బందీ విచారణ జరపడం ద్వారా పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని పలు జిల్లాలలో వాటి మూలాలు ఉన్నట్లు కనుగొని అనేక కంపెనీలపై దాడులు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వలు పెద్ద ఎత్తున పట్టుబడ్డాయని అన్నారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పనితీరును కలెక్టర్ అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ప్రాణాంతకంగా పరిణమించే అల్ప్రాజోలం, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించే దిశగా అంకితభావంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, వీటి పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని కలెక్టర్ ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతారని అన్నారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో డిపిఆర్ఓ బి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.





## పార్టీ బలోపేతానికి కృషి
### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 11.** పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. పార్టీ బాధ్యతలు తూచా తప్పకుండా పాటిస్తానని కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినాము ఉంటామని రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ ఎత్తున గెలిపించుకోవడమే తమ లక్ష్యమని అన్నారు. తనపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానన్నారు. ఎన్నికల అనంతర మున్సిపల్ ఛైర్మన్ గా, ప్రస్తుతం టీపీసీసీ జనరల్ సెక్రెటరీగా పార్టీ తనకు సముచిత స్థానం ఇచ్చిందన్నారు. పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, తనపై నమ్మకం ఉంచి టీపీసీసీ సెక్రెటరీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## వివాహేతర సంబంధమే హత్యకు కారణం
### మృతుడు కృష్ణ కేసులో వీడిన మిస్టరీ

కామారెడ్డి జిల్లా టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 11: వివాహేతర సంబంధం పంచాయతీ కార్యదర్శి హత్యకు కారణమని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు బుధవారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు ఈనెల 5న ఇంటి నుండి వెల్లిన చిన్న కొడుకు పంచాయతీ కార్యదర్శి ధారావత్ కృష్ణ తిరిగి రాలేదని కుటుంబ సభ్యుల మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు ఈనెల 7న చిన్న కొడప్గల్ మండల కేంద్రంలోని రెడ్డి చెరువులో కృష్ణ హత్య కు గురయ్యాడని బాన్సువాడ డిఎస్పి ఆధ్వర్యంలో ప్రత్యేక ధైర్యం బృందం ఏర్పాటు చేసినట్లు చెప్పారు పోలీస్ విచారణ చిన్న కొడప్గల్ గ్రామానికి చెందిన లింగంపేట మల్కయ్య అతని భార్య సుజాత వారి కులస్తులు ఎర్రనోళ్ళ బాలరాజు లింగంపేట మల్కయ్య అనే నలుగురు హత్యకు కారణమని తెలియడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేసినట్లు తెలిపారు 8 నెలల క్రితం సుజాత భర్త మాల్కయ్య బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లి మూడు నెలల పాటు కూలి పని చేసుకొని తిరిగి వచ్చి గ్రామంలో పనిచేసుకుంటున్నాడని తెలిపారు భార్య సుజాతకు పంచాయితీ కార్యదర్శి కృష్ణతో వివాహేతర సంబంధం ఉందని తెలిసి ఇరువురి మధ్య గొడవలు జరిగేదన్నారు భార్యాభర్తల కాపురం చక్కదిద్దుకోవడం కోసం కృష్ణను హత్య చేయాలని ఇద్దరు కులస్తులు సహకారంతో పథకంలో భాగంగా నలుగురు కలిసి కత్తి గొడ్డలి ఇనుపరాడు రోకలితో కొట్టి హత్య చేసి రెడ్డి చెరువులో పారేశారని తెలిపారు ఈ మేరకు నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నమని వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి గొడ్డలి ఇనుపరాడు రెండు మోటార్ సైకిల్ నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు కేసు త్వరగా చేదించిన బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి బాన్సువాడ రూలర్ సీఐ రాజేష్ లను ఎస్పీ సిబ్బందిని అభినందించారు.

